17వ వసంతంలోకి
# సూర్య
## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 3 డిసెంబర్ 2023 | పేజీలు : 8

## కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్ ద్వారా ఎంపిక...

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(డిసెంబర్02):నేడు జరిగే సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి సంబంధించిన నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి సిబ్బంది కేటాయింపులను జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సాధారణ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో శనివారం నిర్వహించి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ జైలాక్స్రో ల సమక్షంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా ర్యాండమైజేషన్ నిర్వహించి కౌంటింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఈడియం మహమూద్ అలీ పాల్గొన్నారు.

# అభ్యర్థుల భవితవ్యం తేలేది... నేడే

- కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఓట్ల లెక్కింపుపై అందరిలో ఉత్కంఠ
- 4 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పరిగి వ్యవసాయ మార్కెట్ గోదాంలోనే
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే


ఎ.రేవంత్‌రెడ్డి,కొడంగల్ కాంగ్రెస్ అభ్యర్థి.


పట్నం నరేందర్‌రెడ్డి, కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి.


పైలెట్ రోహిత్‌రెడ్డి ,తాండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి.


బుయ్యని మనోహర్ రెడ్డి,తాండూర్ కాంగ్రెస్ అభ్యర్థి.


కె.మహేష్‌రెడ్డి,పరిగి బీఆర్ఎస్ అభ్యర్థి.


టి.రాంమ్మోహన్‌రెడ్డి,పరిగి కాంగ్రెస్ అభ్యర్థి.


గడ్డం ప్రసాద్ కుమార్,వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి.


డా.మెతుకు ఆనంద్,వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్:(డిసెంబర్02):

నేతల భవితవ్యం నేడు తెలనుంది.గత మూడు రోజులుగా కొనసాగిన ఉత్కంఠకు నేడు తెరపడనుంది.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 30వ తేదిన జరిగిన విషయం తెలిసిందే.అందులో భాగంగా జిల్లాలోని 4 నియోజకవర్గాలైన కొడంగల్,వికారాబాద్,తాండూర్,పరిగి లో ఎన్నికల అనంతరం ఈవిఎంలను వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని పరిగి వ్యవసాయ మార్కెట్ గోదాంకు నవంబర్ 30వ తేదిన రాత్రి భారీ భద్రత మధ్య తీసుకువచ్చి ఇక్కడ భద్రపర్చారు.నవంబర్ 30 తేది నుంచి నేటి వరకు ఈవిఎంలను భద్రపర్చిన పరిగి వ్యవసాయ మార్కెట్ గోదాం వద్ద జిల్లా ఎన్నికల సంఘం,పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు జరగనుంది.జిల్లాలోని 4 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పరిగిలోనే జరుగనుంది.4 నియోజవర్గాల ఓట్ల లెక్కింపు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ నేడు ఉదయం 08 గంటల నుంచి ప్రారంభం కానుంది.ఇప్పటికే ఓట్ల లెక్కింపులపై సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు.వికారాబాద్ నియోజకవర్గానికి 21 రౌండ్లు,పరిగి నియోజకవర్గానికి 22 రౌండ్లు,తాండూర్ నియోజకవర్గానికి 20 రౌండ్లు,కొడంగల్ నియోజకవర్గానికి 20 రౌండ్లు లెక్కింపు జరుగనుంది.జిల్లాలోని 4 నియోజకవర్గాల నుంచి ప్రధానంగా 8 మంది అభ్యర్థుల మధ్యే పోటి ఉండనుంది.వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్,బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్‌ల మధ్య ప్రధానంగా పోటీ ఉండనుంది.అదే విధంగా కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎ.రేవంత్‌రెడ్డి,బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి మధ్య పోటీ ఉంది.అదే విధంగా పరిగి నియోజకవర్గానికి సంబంధించి బీఆర్ఎస్ అభ్యర్థి కోప్పుల మహేష్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.రాంమ్మోహన్‌రెడ్డి మద్యే ప్రధాన పోటీ ఉండే అవకాశం ఉంది.అదే విధంగా తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డిల మధ్య పోటీ ఉండనుంది.ఈ నాలుగు నియోజకవర్గాల ప్రజలు మాత్రం ఎవరికి పట్టం కట్టారో ఈవిఎంలు ఓపెన్ చేస్తే తెలియనుంది.ఏది ఏమైనా ఎన్నో రోజులుగా కొనసాగతున్న ఉత్కంఠకు మరికొన్ని గంటలలో తెరపడనుంది.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం..

- సెంటర్ వద్ద పటిష్ట బందోబస్తు
- లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు...





రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 2):అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 30న పోలింగ్ ప్రక్రియ పూర్తవగా కీలకమైన ఓట్ల కౌంటింగ్ ఆదివారం అధికారం యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది.ఈ నేపథ్యంలో కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.రాజేంద్రనగర్ నియోజకవర్గం హిమాయత్ సాగర్ లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ఓట్ల లెక్కింపు నేపథ్యంలో కేంద్రాలను సిద్ధం చేశారు. ఉదయం 8గంటలకు మొదలయ్యే కౌంటింగ్‌లో మొదట పోస్టల్ బ్యాలెట్లు లెక్కించనున్నారు. పోస్టల్ బ్యాలెట్ల ఫలితాలు 9 గంటలకల్లా వచ్చే అవకాశం ఉంది.ప్రతీ టేబుల్‌పై మైక్రో అబ్జర్వర్.. కౌంటింగ్ సూపర్ వైజర్..ఇద్దరు అసిస్టెంట్లు ఉంటారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. కేంద్ర బలగాలతో పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. అలాగే, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమయ్యే వరకు ఆయా గదుల వద్ద ఆంక్షలు విధించారు.144 సెక్షన్ అమల్లో ఉంది.రాజేంద్రనగర్, చేవెళ్ల,షాద్ నగర్ మూడు నియోజకవర్గాలకు సంబంధించిన లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ కౌంటింగ్ ప్రక్రియలో రాజేంద్రనగర్ సెగ్మెంట్ కి సంబంధించి మొత్తం 28 టేబుల్స్ 20 రౌండ్లలో లెక్కించనున్నారు.పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఈసారి ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు.ఈవీఎంల కౌంటింగ్ పూర్తయ్యేలోగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు పూర్తవ్వాలని యోచిస్తోంది. రాజేంద్రనగర్ అసెంబ్లీ సెగ్మెంట్లో ప్రధాన పార్టీలు బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ ముదిరాజ్, ఎంఐఎం పార్టీ అభ్యర్థి స్వామి యాదవ్ తో పాటు ఇతర పార్టీలు ఇండిపెండెంట్ అభ్యర్థులు కలిపి మొత్తం 24 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.ఇక్కడ ప్రధానంగా త్రిముఖ పోటీ ఉండే అవకాశం ఉంది.

# కన్యకాపరమేశ్వరీ ఆలయంలో లక్ష పుష్పార్చన









హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో కొత్తపేట కన్యకాపరమేవ్వరీ ఆలయంలో శనివారం వామన ఆశ్రమ మహా స్వామీజీ ఆధ్వర్యంలో లక్ష వుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, వైశ్య ఫెడరేషన్ మహిళా విభాగం ప్రథమమైల ఉప్పల స్వప్న, అధ్యక్షురాలు చద భాగ్యలక్ష్మి, శైలజ గారు, మణిమాల గారు, అనిత గారు, జేయ శ్రీ గారు, అర్చన గారు, వీణ కుమారి గారు, గార్ల ఆధ్వర్యంలో జరిగిన లక్ష వుష్ప అర్చన చేశారు. ఈ వూజల్లో 500 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ బొగ్గారవు దయానంద్, ఐవీఎఫ్ తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ పబ్బా చంద్రశేఖర్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్, అడ్వైజర్ ముత్యాల సత్తయ్య, యువజన అధ్యక్షుడు కట్ట రవికుమార్, ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ బోనగిరి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభు పాండయ్య గుప్తా, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ యువజన నాయకుడు శ్రీధర్ అమ్మవారికి వూజలు చేశారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపెట్ 22వ వార్డు డ్రీమ్ వ్యాలీలోని రాజు స్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వూజ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీవుర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారికి ప్రత్యేక వూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి వూజ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి కృపెప అందరిపై ఎల్లవుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు, శ్రీశైలం యాదవ్, కొసరు రవి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశంలో అనురాగం నిండిన ఆనందంతో జీవించాలి: శంభీపూర్ కృష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : కొత్త ఇంటికి వెళ్లడం అనేది జీవితంలో ఒక ప్రత్యేక మైన క్షణం అని, ఈ నూతన గృహంలో మీరు అనురాగం నిండిన ఆనందంతో, మధురమైన జ్ఞాపకాలతో, ఆ దేవుడి ఆశీస్సులతో సంతోషంగా గడపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలువుతూ, నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపెట్ 22వ వార్డు ఆకాష్ లేఅవుట్ లోని గోగు లక్ష్మణ రావు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీవుర్ క్రిష్ణ పాల్గొని గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శామీర్ పేట హనుమంత్ రావు, శ్రీను, శ్రీశైలం యాదవ్, భార్గవ్ రాజు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిసిన హయత్ నగర్ నాయకులు









హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్.బి నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని శనివారం బీఆర్ ఎస్ హయత్ నగర్ డివిజన్ నాయకులు కలిశారు. హయత్ నగర్ డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ డ్యాగల రాకేష్ కుమార్, గుడాల సందీప్, ఇంద్రకరణ్ రెడ్డి, మనోజ్, మధు కలిసి ఎన్నికల సరళిని వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతియొక్క కార్యకర్తకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# కాలం తీర్పు

ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ వచ్చాక సంస్కృతి తిక రంగం లో పెనుమార్పులు తీసుకు వచ్చింది.కవిత్వం పాట కథ కు వూవు వచ్చింది.కళా రంగాల్లో పేరిణి బతుకమ్మ కోలాటం కిన్నెర లకు మంచి ఆదరణ కొనసాగింది.మన సాహితీ మూర్తులు ఉద్యమ కారుల పేరిట జయంతి వేడుకలు వురస్కారాలు ఇచ్చుకున్నాము సాంస్కృతిక సారథి తో మన కళా కారుల కు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.రవీంద్ర భారతి నుండి సినిమా వైవు మన కళాకారులు ఎ దిగి వచ్చారు.బతుకమ్మ..మన రాష్ట్ర పండుగ గా జరువుకున్నాయి.ప్రపంచ తెలుగు మహా సభలు జరువు కున్నాం.తెలంగాణ భాషకు సంస్కృతి కి వెలుగులు తెచ్చాం.10ఏళ్లుగా సాగిన ఈ వికాసం..కవి సమ్మేళనం..వుస్తక ప్రచురణలు. .తెలంగాణ సాహిత్య అకాడమీ ..సాధించిన విజయాలు..రానున్న కొత్త ప్రభుత్వం లో కొన సాగాలని ఆశిద్దాం../**ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

# చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ పోటీలకు అర్హత సాధించిన త్రివేణి చింతల్ విద్యార్థులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్థాయిలో కూకట్పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగిన 31వ జాతీయ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ లో త్రివేణి చింతల్ విద్యార్థులు రెండు ప్రథమ బహుమతులు గెలుచుకున్నారు. రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 5 నుండి జరగబోయే చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ పోటీలకు అర్హత సాధించారు. అండర్స్టాండింగ్ ఎకో సిస్టం ఫర్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ విభాగంలో ప్రద్యుమ్న, ఉజ్వల్, శ్రీహిత, కీర్తనలు జిల్లాస్థాయి ప్రథమ బహుమతులను జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసరెడ్డి, సైన్స్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బారావు, సిఆర్ఓ వెంకట్రావు కిడ్స్ ప్రిన్సిపల్ నళిని విద్యార్థులను, గైడ్ టీచర్లుగా వ్యవహరించిన స్రవంతి, శ్రీనివాస్, సతీష్, సరోజ, సౌజన్యలకు అభినందనలు తెలియజేశారు.



## హైదరాబాద్ ఆర్చ్ డైసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ 13వ ప్రతిభ పోటీలు




హైదరాబాద్ మేజర్ న్యూస్ : 13వ హేస్ ప్రతిభ మరియు ప్రావీణ్యాల పోటీలను హేస్ వైస్ చైర్మన్ పై బాల పోరెడ్డి మరియు హేస్ సెక్రటరీ జి. అంతోని సికింద్రాబాద్ లోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ప్రారంభించారు. నవంబర్ 18, డిసెంబర్1, 2023న జరిగిన సాహిత్య మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో హైదరాబాద్ ఆర్చ్ డైసిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ బ్యానర్ లోని 18 పాఠశాలలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. 13వ సికింద్రాబాద్ లో ప్రతిభ మరియు ప్రావీణ్యాల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ఆర్చ్ బిషప్ మరియుహేస్ చైర్మన్ అంతోని అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను మరియు పాల్గొన్న విద్యార్థులందరికీ మెరిట్ సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సమకాలీన మరియు సాంప్రదాయ విద్యతో పాటు విద్యలో వైవిధ్యాన్ని, నైవుణ్యతలను పెంపొందించడంలో హేస్ సంస్థల ప్రయత్నాలను ప్రముఖులు అభినందిందారు. . విద్యార్థులలోని స్వాభావిక ప్రతిభను వెలికి తీయడంతో పాటు విద్యార్థుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని అందించడానికి ఈ సాహిత్య మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహించబడతాయి. అని తెలిపారు

సూర్య



# కౌన్ బనేగా పరిగికా "బాద్" షా...

## - గెలుపుపై ఎవరి ధీమా వారిదే - ఈవిఎంలలో అభ్యర్థుల భవితవ్యం బందీ



డాక్టర్ టి. రాంమోహన్ రెడ్డి. (కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి).

పరిగి,మేజర్‌న్యూస్(డిసెంబర్ 02)ః ఎక్కడైనా కూడా ఎన్నికలు పూర్తయ్యేవరకు ఒకెత్తు అయితే రిజల్ట్ వచ్చేదాకా మరొక ఎత్తు అన్నట్టు ఉంటుంది. పరిగి నియోజక వర్గంలో ఎవరికివారు ప్రచారం నిర్వహించి ఎన్నికలోకి వెళ్లారు. పరిగి నియోజకవర్గం అంతా ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ అవుతోంది. పరిగి బరిలో బీఆర్ఎస్ పార్టీ నుండి ప్రస్తుత ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఉండగా కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి, బీజేపి నుండి స్థానికేతరుడైన మారుతి కిరణ్ బూనేటి బరిలో నిలిచారు. వీరు కాకుండా ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు మొత్తం కలిసి 15 మంది అభ్యర్థులు పరిగి పోటీలో నిలిచారు. ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ , బీజేపి, అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొంది. పరిగి నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

★పరిగి లో 76 శాతం పోలింగ్....

పరిగి నియోజకవర్గంలో 2,59,422 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో ఎన్నికల్లో 1,98,548 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 2920 పోస్టల్ బ్యాలెట్ ఓట్లను మొత్తం 201468 ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 77.66 శాతం ఓటింగ్ నమోదైంది.

★గెలుపెవరిదో.. ఓటమి ఎవరిదో...

ఎమ్మెల్యేగా సిట్టింగ్ ఉన్న కొప్పుల మహేష్ రెడ్డ, మాజీ ఎమ్మెల్యే గా డిసిసి అధ్యక్షుడు గా ఉన్న డాక్టర్ టి.రాం మోహన్ రెడ్డి ఇద్దరి ప్రత్యర్థులుగా ఉన్నారు అదేవిధంగా ఎన్నికల బరిలో నిలిచారు. నియోజక వర్గంలో ముక్కోణపు పోటీ సాగగా గెలుపెవరిది.. ఓటమి ఎవరిది అన్న చర్చ జోరుగా సాగుతోంది. ఎవరికి వారు ఎన్నికల్లో మేము గెలుస్తామంటే మేము గెలుస్తామని ధీమలో ఉన్నారు. ఎగ్జిట్ పోల్స్ ప్రచారంలోకి రావడంతో ఒక్కసారిగా అటు పోటీ చేసిన అభ్యర్థులు ఇటు పార్టీ అభ్యర్థులు డైలాగులు పడ్డారు ఇన్ని రోజులు చేసినా కష్టం ఎలా ఉండబోతుందని ఆందోళనలో టిఆర్ఎస్ , కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు ఎవరిదీ మాలో వారు ఉన్నారు. కెసిఆర్ సంక్షేమ పథకాలే గెలుపుకు పునాదులుగా బీ ఆర్ఎస్ పార్టీ భావించగా , కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీం లు తమను గెలిపిస్తాయనే ధీమాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఉన్నారు. ఈ క్రమంలో పరిగి లో గెలిచేదెవరు.. ఒడేదెవరు అనే చర్చ జోరుగా సాగుతోంది.

★మహేశ్ రెడ్డి 2వ సారి భోణీ కోట్టేనా.?

ప్రస్తుత సెట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి 2018 సంవత్సరంలో ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి, ప్రత్యర్థి , మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పై పోటీ చేసి గెలుపొందారు. మళ్ళీ ప్రస్తుతం జరిగిన 2023 లో జరిగిన ఎన్నికల్లో రామ్మోహన్ రెడ్డి పై గెలిచి 2వ సారి ఎమ్మెల్యేగా కొనసాగుతారా అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒకవేళ మహేష్ రెడ్డి 2వ సారి గెలిస్తేకొడితే తన తండ్రి హరీశ్వర్ రెడ్డి బాటలోనే కొడుకు కొనసాగుతారని మహేశ్ రెడ్డి గెలుపును ఎవరూ కూడా ఆపలేరని కూడా చర్చ జోరుగా కొనసాగుతుంది.

★ఈవిఎంలలో అభ్యర్థుల భవితవ్యం...

దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో అందరి చూపు తెలంగాణ రాష్ట్రం వైపే ఉందనడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. ఎన్నికల ఓటింగ్ పూర్తయింది. ప్రజలు తమ తీర్పును రిజర్వ్ చేసి ఉంచారు. ఇప్పుడు అభ్యర్థుల భవితవ్యం ఈవిఎంలలో నిక్షిప్తమై ఉంది. తెల్లవారితే ఎవరు గెలుస్తారు.. ఎవరు ఓటమి పాలు కానున్నారు అనేది తెలియనుంది. ఇప్పటికే మూడు పార్టీల అభ్యర్థులు, నాయకులు వారి గెలుపు పక్కా అనే ధీమాలో ఉన్నారు.

★గెలుపు ధీమాలో టిఆర్ఆర్...

నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందుతున్నట్టు ధీమాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ బి రామ్మోహన్ రెడ్డి ఉన్నారు. ఎన్నికల అనంతరం ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా, తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టే దిశగా సర్వేలు ప్రకటించడంతో పరిగి నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధిస్తుందని ధీమాలో పార్టీ అభ్యర్థి , నాయకులు , కార్యకర్తలు ధీమాలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోనే తమ గెలుపుకు నాందిగా ఉన్నట్లు అభ్యర్థులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. ముఖ్యంగా పిసిసి అధ్యక్షులు పోటీచేసిన కొడంగల్ నియోజకవర్గం వికారాబాద్ జిల్లా కావడం కాంగ్రెస్ పార్టీ కావడం ముఖ్య కారణమని చెప్పవచ్చు. ఒక వేళ కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ప్రచారంతో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రజలు ఆలోచించినట్టు మేధావులు పేర్కొంటున్నారు.



కొప్పుల మహేష్ రెడ్డి. (బీఆర్ఎస్ అభ్యర్థి. పరిగి ఎమ్మెల్యే.).

# ఈవీఎంలలో భవితవ్యం

- విజయం ఎవరిని వరిస్తుందోనన్న టెన్షన్‌లో అభ్యర్థులు
- మేమే గెలుస్తామన్న ధీమాలో ఆయా పార్టీల కార్యకర్తలు
- ఎక్కడ చూసినా పొలిటికల్ గుసగుసలే
- ఆసక్తిగా చూస్తున్న ప్రజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మూడు, నాలుగు నెలల నుంచి పోటాపోటీగా ప్రచారం చేసుకున్న ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పోలింగ్ అనంతరం రెస్ట్ తీసుకుంటున్నారు. ఇక వారి భవితవ్యం అంతా ఇప్పుడు ఈవీఎంలలో దాగి ఉన్నది. ఈ నెల 3న రిజల్ట్స రానుండడగా, ఎగ్జిట్ పోల్స్ ఆయా పార్టీల్లో టెన్షన్లు నింపుతున్నాయి. విజయం ఎవరిని వరిస్తుందోనని ఆయా పార్టీల అభ్యర్థులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మేమే గెలుస్తామన్న దీమాలో ఆయా పార్టీల కార్యకర్తలు కూడా ఉన్నారు. నలుగురు కలిసిన ప్రధాన చౌరస్తాల్లో పొలిటికల్ గుసగుసలే వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఎల్బీనగర్ నియోజకవర్గంలో గెలువు ఎవరిదని తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. **అభ్యర్థుల్లో టెన్షన్..** ఎన్నికల నేపథ్యంలో గత మూడు, నాలుగు నెలలుగా బీఆర్ ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రచారం, చేరికలు, ప్రజల్లోకి ఎలా వెళ్లాలి, ఆయా పార్టీల మ్యానిఫెస్టోను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి, ఎలాగైనా గెలుపొందాలని, విజయమే లక్ష్యంగా పని చేశాయి. ముఖ్యంగా ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా అన్ని ప్రచార సాధనాలతో ప్రజల్లోకి వెళ్లారు. నవంబర్ 30న జరిగిన పోలింగ్ తర్వాత కూడా ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ పార్టీల నాయకులను పిలుచుకుని పోలింగ్పై ఆరా తీస్తున్నారు. ఏ ప్రాంతంలో ఓటింగ్ తగ్గింది, తమ పార్టీకి ఎక్కడ ఎక్కువ ఓట్లు పోగు కానున్నాయనే విషయాలపై చర్చలు జరుపుతున్నారు.

# నిఘా కెమెరాల నీడలో ఓట్ల లెక్కింపు

## - నియోజక వర్గాల వారీగా ఓట్ల లెక్కింపుకు టేబుల్స్ ఏర్పాటు -మేడ్చల్ నియోజకవర్గానికి 28 టేబుల్స్ - 21 రౌండ్లలో లెక్కింపు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని ఐదు నియోజక వర్గాల ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ఈ నెల 3న కీసర మండలం బోగారం హోలీ మేరీ ఇంజినీరింగ్ కాలేజీ లో జరుగనుంది. ఇందుకు సంభందించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేసింది. సీ.సీ కెమెరాల నిఘా నీడలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత బ్యాలెట్ బాక్సులను ఇక్కడ భద్రపరచిన విషయం తెలిసిందే. ఐదు నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్స్ తో పాటు కౌంటింగ్ హాల్స్ ను ఇక్కడ ఏర్పాటు చేశారు. దీనితో ఐదు నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ఇక్కడే నిర్వహించ నున్నారు.

5 నియోజక వర్గాలకు 105 రౌండ్స్ – 116 టేబుల్స్ ఏర్పాటు: ఓట్ల లెక్కింపుకు సంభందించి ఐదు నియాజక వర్గాలలోని, 2,439 పోలింగ్ కేంద్రాలకు సంభందించిన ఓట్ల లెక్కింపు మొత్తం 105 రౌండ్సులలో నిర్వహిస్తారు. ఇందుకు గాను 116 టేబుల్స్ ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్ కి ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, అలాగే పార్టీ ఏజెంట్, రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారు. కౌంటింగ్ ప్రక్రియ యావత్తు నిఘా నీడలో పటిష్ఠ భద్రత ఏర్పాట్ల మధ్య జరుగుతుంది.నియోజక వర్గాల వారీగా రౌండ్స్, టేబుల్స్ ఏర్పాటు వివరాలు: మేడ్చల్ నియోజకవర్గం వోట్ల లెక్కింపు కు 28 టేబుల్స్ ఏర్పాటు: మేడ్చల్ నియోజక వర్గంలో 584 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఈ నియోజక వర్గం వోట్ల లెక్కింపు 21 రౌండ్స్ లలో జరుగుతుంది. ఇందుకు 28 టేబుల్స్ ఏర్పాటు చేశారు. అలాగే, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు మరో 4 టేబుల్స్ ఏర్పాటు చేశారు.మల్కాజిగిరి నియోజక వర్గానికి 20 టేబుల్స్ ఏర్పాటు: అలాగే, మల్కాజ్ గిరి నియోజక వర్గంలో 429 పోలింగ్ కేంద్రాలున్నాయి. కేంద్రాలకు చెందిన ఓట్ల లెక్కింపు 21 రౌండ్స్ లలో జరుగుతుంది. ఇందుకు గానూ 20 కౌంటింగ్ టేబుల్స్ 20ను ఏర్పాటు చేశారు. అలాగే, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు 02 టేబుల్స్ ఏర్పాటు చేశారుకుత్బుల్లాపూర్ కు 28 టేబుల్స్: అదేవిధంగా, కుత్బుల్లాపూర్ లో 590 పోలింగ్ కేంద్రాలకు చెందిన ఓట్ల లెక్కింపు 21 రౌండ్లలో జరుగుతుంది. ఇందుకు 28 కౌంటింగ్ టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు మరో 2 టేబుల్స్ ఏర్పాటు చేశారు.కూకట్‌పల్లికి 20 టేబుల్స్ ఏర్పాటు: ఇక, కూకట్ పల్లిలోని 418 పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ 21రౌండ్స్ లలో నిర్వహించనున్నారు.ఇందుకు గాను 20 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేశారు. అలాగే, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్కు ఒక టేబుల్ ఏర్పాటు చేశారు.



ఉప్పల్ కు 20 టేబుల్స్:

జిల్లాలోని ఉప్పల్ నియోజక వర్గం లోని 418 పోలింగ్ కేంద్రాలకు చెందిన ఓట్లను 21 రౌండ్స్ లలో కౌంటింగ్ చేయనున్నారు. ఇందు కోసం 20 టేబుల్స్ ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్కు 2 టేబుల్స్ ఏర్పాటు చేశారు. ఈ సారి పోస్టల్ బ్యాలెట్లకు ప్రత్యేకంగా టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 500 ఓట్లకు ఒకటి చొప్పున టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సారి ఐదు నియోజకవర్గాలకు గాను దాదాపు 9,889 పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకున్నారు.

పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి...కలెక్టర్ గౌతం:

జిల్లాలోని ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. ఇందుకు గానూ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు సర్వం సిద్ధం చేశామన్నారు. సి.సి.కెమెరాల నిఘా నీడలో ఓట్ల లెక్కింపు జరుగుతుందనీ, దీనిని అబ్జర్వర్లూ, మైక్రో ఆబ్జర్వర్లు అనునిత్యం పర్యవేక్షణ చేస్తారని కూడా ఆయన పేర్కొన్నారు.

# కొత్త మద్యం దుకాణాలు షురూ

**-డేళ్లపాటు విక్రయాలకు అనుమతి -ఈ ఏడాది 2023 నవంబర్‌లో రూ 169.50 కోట్ల అమ్మకాలు - శంషాబాద్ రషీద్ గూడ డిపో మేనేజర్ తిరుపతయ్య**



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 2):రంగారెడ్డి జిల్లా 2 డిపో పరిధిలో కొత్తగా మద్యం దుకాణాలు దక్కించుకున్న వారు డిసెంబర్ 1వ తేదీ శుక్రవారం నుంచి విక్రయాలు ప్రారంభించారు.ఈ ఏడాది ఆగస్టులో కొత్త మద్యం దుకాణాలు కేటాయించేందుకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించిన విషయం తెలిసిందే..టెండర్లలో దుకాణాలు దక్కించుకున్న వారు ఈ ఏడాది డిసెంబర్ 1 నుంచి 2025 నవంబర్ 30వ తేదీ వరకు రెండేళ్ల పాటు మద్యం విక్రయించేందుకు అనుమతి ఉంటుంది.2021 - 2023 ఏడాదికి టెండర్లు దక్కించుకున్న దుకాణదారులు గత నెల నవంబర్ 30వ తేదీతో వారి గడువు ముగిసింది.కొత్తవారు తమ మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా 2 డిపో వ్యాప్తంగా 153 మద్యం దుకాణాలు ఉన్నాయి.దుకాణాలు దక్కించుకున్న వారిలో కొందరు పాత వారే ఉండటంతో వాటిని తిరిగి ప్రారంభించారు.కొత్తగా టెండర్లు దక్కించుకున్న వారు స్థలం, షాప్‌ల అగ్రిమెంట్ చేసుకోవటం పాటు డిపో నుంచి మద్యం కొనుగోలు తదితర వ్యవహారాలు చూసుకుంటున్నారు.వారు దుకాణాలు ప్రారంభించలేకపోయారు.3 వ తేదీన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉండటంతో ఆ రోజు దుకాణాలు బంద్ చేసి 4 న తిరిగి ప్రారంభిస్తారు.అదే రోజు నుంచి విక్రయాలు ప్రారంభించాలని కొత్తగా దుకాణాలు దక్కించుకున్న వారు యోచిస్తున్నారు.★ ఎన్నికల్లో భారీగా విక్రయం..రంగారెడ్డి జిల్లా 2 డిపో వ్యాప్తంగా నవంబర్ నెలలో మద్యం అమ్మకాలు భారీగా సాగాయి.రాజేంద్రనగర్, దూల్ పేట్, గోల్కొండ మహేశ్వరం,చార్మినార్,చేవెళ్ల, పరిగి,తాండూర్ కొంత భాగంలో పెద్ద మొత్తంలో మద్యం కొనుగోళ్లు సాగాయి. పార్టీల అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఆత్మీయ సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. మద్యం పార్టీలు ఏర్పాటు చేశారు. బీర్లు బాగా అమ్ముడుపోయాయి.గతేడాది 2022 నవంబర్‌లో రూ 169.01 కోట్ల మద్యం విక్రయాలు చేయగా..ఈ ఏడాది 2023 నవంబర్‌లో రూ 169.50 కోట్ల అమ్మకాలు జరిగాయి.అమ్మకాలతో పోల్చుకుంటేఈ ఏడాది రూ.49 లక్షల మేర అదనంగా మద్యం విక్రయించారు. శంషాబాద్ రషీద్ గూడ డిపో మేనేజర్ తిరుపతయ్య ను సంప్రదించగా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంచనా వేసిన స్థాయిలో మద్యం అమ్మకాలు జరగలేదన్నారు.కొత్తగా దుకాణాలు దక్కించుకున్న వారు ప్రారంభించే ఏర్పాట్లలో ఉన్నారని తెలిపారు.

# తండ్రి జ్ఞాపకార్థం వైకుంఠరథం విరాళం

**-రూ.4లక్షలతో పామెనకు వైకుంఠరథం అందజేసిన మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 2) ః చేవెళ్ల మండలం పామెన గ్రామంలో మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి తన తండ్రి కీ.శే. మాణిక్‌రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత వైకుంఠరథాన్ని శనివారం గ్రామపంచాయతీకి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తన తండ్రి జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠరథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్ని రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని రూ.4లక్షలతో వైకుంఠరథాన్ని గ్రామ ప్రజలకు అందజేశానన్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియల నిర్వాహణ కోసం ఈ వైకుంఠ రథం ఉపయోగపడుతుందన్నారు. కావున గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ గ్రామానికి తనవంతుగా గ్రామాభివృద్ధికి ప్రజలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామనని గోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు జెనిగే వెంకటేష్**



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02) : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు, పీఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్ తెలిపారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహీం పట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి విజయం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టడానికి సిద్ధమై ఓట్లు వేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే తమకు మేలు జరుగుతుందని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక ప్రలోభాలకు గురిచేసినా మంచాల మండల ప్రజలు వాటిని లెక్కచేయకుండా కాంగ్రెస్ వెంటే ఉన్న ఓటర్లందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# నేతల భవితవ్యం తేలేది నేడే

- ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో హై టెన్షన్

- విజయం మనదే అంటే మనదే- ఎవరి ధీమా వారిదే




మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02) : గత నెల 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. విజయం ఎవరిని వరిస్తుందోనని ఆయా పార్టీల అభ్యర్థుల్లో హై టెన్షన్ నెలకొంది. ఓటింగ్ జరిగి మూడు రోజులు కావడంతో పోలింగ్ బూత్ ల వారిగా పోలైన ఓట్ల వివరాలు తెప్పించుకొని బూత్‌ల వారిగా ఎవరికి ఎన్ని ఓట్లు పోలు కావచ్చుని అంచనాలు వేసుకుంటూ గెలుపుపై ఎవరి ధీమా వారే వ్యక్తం చేసుకుంటున్నారు. ఓటింగ్ సరళిని బట్టి విజయం మనదే అంటే మనధేనని ధీమాతో ఉన్నారు. ఓటింగ్ జరిగిన తీరును బట్టి గెలుస్తామన్న అభ్యర్థి ఓటమి అంచున, ఓటమి తప్పదని భావించిన అభ్యర్థి గెలుపు తనదేనని అంచనాల ఊహల పల్లకిలో ఊరేగుతున్నారు. ఓటరు మహాశయులు మాత్రం ఏ పార్టీకి పట్టం కట్టారో నేడు మధ్యాహ్నం వరకు తేలిపోతుంది. అప్పటి వరకు పోటీ చేసిన అభ్యర్థులు కొంతమంది హైటెన్షన్ పడుతుండగా మరికొంతమంది తమకు ఎన్ని ఓట్లు పడతాయని లెక్క చూసుకునేందుకు రెడీ అవుతున్నారు.

# అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్02):జల్ పల్లి మున్సిపాలిటీ జల్ పల్లి గ్రామంలో సూర్ రెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని,స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి గెలవబోతున్నారని,అలాగే మహేశ్వరంలో కూడా మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సూర్ రెడ్డి కృష్ణారెడ్డి, సూర్ రెడ్డి గోపాల్ రెడ్డి,సూర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి స్వామి,అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# నేడు మద్యం దుకాణాలు బంద్

- **నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య**
- **ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని నేటి ఉదయం**

**6గంటలనుంచి రేపు 6గంటలవరకు మద్యం అమ్మకాలు బంద్**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర అసెంబ్లీకి నవంబరు, 30వ తేదిన జరిగిన ఏన్నికల నేపథ్యంలో ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి మరుసటి రోజు ఉదయం ఆరు గంటల వంకు జంట నగరంలో తాత్కలికంగా మద్యం అమ్మకాలను బంద్ చేయి స్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య ఓ ప్రకటనలో తెలి పారు. ఏన్నికల కౌంటింగ్ ప్రక్రియ శాంతి యుతంగా ముగిసేందుకుగాను ముందు జాగ్రత్త చర్యగా

# జలమండలికి పీఆర్ఎస్ఐ నేషనల్ అవార్డు

- **వరుసగా నాలుగో సారి నేషనల్ అవార్డు కైవసం**
- **ఓవరాల్‌గా ఈ ఏడాది అయిదో పురస్కారం**
- **హర్షం వ్యక్తం చేసిన ఎండీ దానకిశోర్**

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : జలమండలికి ఈ ఏడాది మరో పురస్కారం వచ్చింది. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) నేషనల్ అవార్డు - 2023 జలమండలి గెలుచుకుంది. పీఆర్ఎస్ఐ నిర్వహించిన ఇంటర్నేషనల్ పబ్లిక్ రిలేషన్స్ ఫెస్టివల్ - 2023 లో కాఫీ టేబుల్ బుక్ కేటగిరీలో రెండో బహుమతి లభించింది. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్, ఎన్టీపీసీ, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎం), ఇతర మల్టీనేషనల్ కంపెనీలతో పోటీ పడి అవార్డును దక్కించుకుంది.

# కొందుర్గులో అయ్యప్ప మహాపడి పూజ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 2 ) : మండల కేంద్రంలో అయ్యప్ప మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. శనివారం కొందుర్గు మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి గణేష్ ఇంటి దగ్గర అయ్యప్పమహాపడిపూజ భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఎంతో పవిత్రమైన అయ్యప్ప పూజ కార్యక్రమానికి వివిద గ్రామాల అయ్యప్పస్వాములు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గోన్నారు. ఈకార్యక్రమంలో గురుస్వామి, అయ్యప్ప స్వాములు పాల్గోన్నారు.

# జిల్లాలో విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలకు ఎలాంటి అనుమతి లేదు..

**-అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు - జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి**





పరిగి,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 02):వికారాబాద్ జిల్లాలో విజయోత్సవ ర్యాలీలు, సమావేశాలకు ఎలాంటి అనుమతి లేదని , అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లాలోని 4 అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబందించి తెలంగాణ రాష్ట్ర శాసనసభ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కెట్ యార్డ్ లో ఉన్నందున శనివారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి కౌంటింగ్ నిర్వహించే ప్రాంతానికి వెళ్ళి పర్యవేక్షించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల కోడ్ ఉన్నందున కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఈ సమయంలో కౌంటింగ్ కేంద్రాల చుట్టూ పరిధి లో 4 గురు వ్యక్తుల కంటే ఎక్కువ వ్యక్తులు గుమిగూడి ఉండటం నిషేదమని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు టపాసులు కాల్చడం, సభలు, సమావేశాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా మాట్లాడటం కానీ, సోషల్ మీడియాలో పోస్ట్ లు చేయడం కానీ నిషేధం విధించడం జరిగిందన్నారు. ఎవరైనా పై విధంగా ప్రవర్తిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రం లోపలికి అనుమతించడం జరుగుతుందన్నారు. నిషేధిత వస్తువులు అనగా ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు, అగ్గిపెట్టెలు, లైటర్ల మొదలైన వస్తువులు కౌంటింగ్ హాల్లోకి తీసుకెళ్లడానికి వీలులేదని పేర్కొన్నారు. కౌంటింగ్ కు సంబధించిన విధుల నిర్వహణ కోసం వచ్చే వాహనాదారులు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే తమ వాహనాలను పార్కింగ్ చేయాలనీ సూచించారు. కౌంటింగ్ సందర్భంగా 400 మంది పోలీస్ సిబ్బంది తో బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఎవ్వరుకూడ శాంతిభద్రతలకు విఘతం కల్గకుండా చూడాలని, ఎవరైరికైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలి. ఎవరైనా చట్ట వ్యతిరేఖంగా ప్రవర్తించిన, చట్ట వ్యతిరేఖ పనులు చేసిన, శాంతిభద్రతలకు విఘతం కల్గించిన చట్ట ప్రకారంగా కఠినమైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లా లో శాంతిభద్రతలను విఘతం కల్గకుండా ప్రజలు పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎల్లవేళలా తమ తోడ్పాటును అందించాలి కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ లు మురలీధర్, రవీందర్ రెడ్డి, డిఎస్పీ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో నెలలు నిండని గర్భిణికి పురుడు పోసిన కీసర 108 సిబ్బంది

**- ఊపిరి ఆగిన పసిబిడ్డకు సీ.పి.ఆర్ వైద్యం - ఉన్నతవైద్యాధికారుల చేత శభాష్ అనిపించుకున్న కీసర ఈ. ఏం.టి రవి బృందం**



అప్పుడే పుట్టిన నెలల నిండని బిడ్డకు సీ. పీ. ఆర్ చేస్తున్న ఈ. ఏమ్. టి చిత్రం రవి

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): అత్యవసర పరిస్థితుల్లో నెలలు నిండని గర్భిణికి అంబులెన్స్ లో పురుడు పోసి తల్లిబిడ్డలను కీసర 109 వైద్యం బృందం కాపాడింది. మండల పరిధిలోని దమ్మాయిగూడ లో నివాసం ఉంటున్న సయ్యిద్ జరీనా బేగం ( 23) 6 నెలల గర్భిణి. శనివారం ఇంట్లో మెట్లు దిగుతుండగా కాలు జారీ మెట్ల మీద పడటంతో మెట్లకు కడుపు గట్టిగా తగలడంతో ఆమెకి తీవ్ర కడుపు నొప్పి వచ్చింది. దీనితో ఆమె కుటుంబ సభ్యులు అప్రమత్తమై వెంటనే 108 కు సమాచారం అందిచ్చారు. దింతో అక్కడకు చేరుకున్న కీసర 108 సిబ్బంది ఈ.ఎం.టి చిత్రం రవి, పైలట్. ఆంజనేయులు తీవ్ర కడుపు నొప్పితో బాధ పడుతున్న గర్భిణిని అంబులెన్స్ వాహనంలోకి ఎక్కించుకొని అత్వవసర వైద్య పరీక్షలకై ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో గర్భిణీ కడుపులోని బిడ్డ కదలికలు సరిగా లేకపోవడం గమనించిన ఈ.ఏం.టి. రవి వెంటనే 108 కాల్ సెంటర్ లో ఉన్న అత్యవసర వైద్యుడు డాక్టర్, దుర్గా ప్రసాద్ కి గర్భిణి పరిస్థితిని పోన్ లో వివరించాడు. అతని సూచనల మేరకు గర్భం లో ఉన్న బిడ్డకు ప్రాణ ప్రాయ పరిస్థితిని ఉందని గమనించి వారు చేసిన సూచనలను, సక్రమంగా అమలు చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఆమెకి అందించాల్సిన వైద్యాన్ని సమర్థవంతంగా అందిస్తునే ఆమెనీ గాంధీ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. మార్గమధ్యలో నాగారం సమీపంలోకి రాగానే నిప్పులు అధికం కావడంతో, నెలల నిండని గర్భిణీ ప్రసవం చెయ్యాల్సి వచ్చింది, ఆ సమయంలో ఎన్నో అత్వవసర పరిస్థితుల్లో ప్రసవాలు చేసిన అనుభవం ఉన్న కీసర 108 సిబ్బంది ఈ. ఏమ్. టి చిత్రం రవి ఆమె ఆరోగ్య పరిస్థితిపై పూర్తిగా అవగాహణ చేసుకొని నెలలు కూడా పూర్తీగా నిండని గర్భిణీకి నార్మల్ డెలివరీ చేసి తల్లి, బిడ్డల్ని, ఇద్దరిని



పసి బిడ్డను గాందీ వైద్యులకు అందజేస్తున్న 108 సిబ్బంది.

కూడా ప్రాణ ప్రాయా పరిస్థితి నుండి కాపాడాడు. ఆ మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చిన నెలల పూర్తీగా ఏదగక పోవడంతో హార్ట్ బీట్ తక్కువగా ఉండి, శ్వాస తీసుకోవడం కూడ సరిగా లేదు అది గమనించి ఆ శిశువుకి సీ. పీ.ఆర్, అనే ప్రక్రియ చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో అంబు-బ్యాగ్ తొ ఆక్సీజన్, ను మరియు కృత్రిమ శ్వాసను అందిస్తూ హాస్పిటల్ కు చేరే వరకు పుట్టిన బిడ్డకి ప్రాణ- ప్రాయ పరిస్థితి నుండీ కాపాడారు. గాంధీ ఆసుపత్రికి చేరుకొని అక్కడి నవజాత శిశువుల డాక్టర్ల కు తల్లి బిడ్డ పరిస్థితిని 108 సిబంది వివరించారు. దారిమధ్యలో అందించిన అత్యవసర వైద్యంకు సంబంధించి అక్కడి డాక్టర్లుకు చెప్పడంతో వారు 108 ఈ. ఏమ్. టి చిత్రం రవి నీ అబినందినీచగా గర్భిణీ జరీనా బేగం కుటుంబ సభ్యులు కీసర 108 సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విప్లవాత్మకమైన సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవాలి

**సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల బిటెక్ విద్యార్థుల స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో ఈయు చాంబర్ ఆఫ్ కామర్స్ ఇన్ ఇండియా ఎడ్యుకేషన్ కమిటీ కోచైర్మన్ ప్రొఫెసర్ టి.ఎం.సత్యనారాయణ**



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 02): విప్లవాత్మకమైన సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవడంతో పాటు నైపుణ్యత సాధించాలని కౌన్సిల్ ఈయు చాంబర్ ఆఫ్ కామర్స్ ఇన్ ఇండియా ఎడ్యూకేషన్ కమిటీ కోచైర్మన్ ప్రొఫెసర్ టి.ఎం.సత్యనారాయణ బిటెక్ విద్యార్థులకు సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బిటెక్ చవరి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన స్కిల్ డె వలప్‌మెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విప్లవాత్మకమైన మార్పులను తీసుకవస్తుందని, దీనిపై నైపుణ్యతను పెంపొందించుకోవాలని అన్నారు. ఏఐతో ప్రపంచ దేశాలలో మెరుగైన ఉపాధి అవకాశాలు అందుతున్నాయని, విద్యార్థులు దీనిని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, పిన్సిపాల్ ఉదయ్ కిరణ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నీలం సింగ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదు నియోజక వర్గాల కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు సంబంధించిన కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను శనివారం కలెక్టరేట్ లో నిర్వహించారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.కె.జైన్, అమన్ మిట్టల్ , కౌంటింగ్ ప్రత్యేక అబ్జర్వర్లు కూకట్ పల్లి - హిమన్షు వర్మ , ఉప్పల్ - దశరథ్ దెబ్బర్మ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం ఆధ్వర్యంలో ఎన్నికల కౌంటింగ్ సిబంది ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... జిల్లాలోని ఐదు శాసనసభ నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 2,439 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 508 కౌంటింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశామన్నారు. అందులో కౌంటింగ్ పర్యవేక్షకులు-161 మంది, కౌంటింగ్ అసిస్టెంట్స్ - 177, మంది మైక్రో అబ్జర్వర్ల లు - 170 మంది ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులతో పాటు రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కౌంటింగ్..అభ్యర్థుల్లో టెన్షన్

## గెలుపుపై ఎవరి ధీమా వారిదే



కొడంగల్‌లో పోలింగ్ కేంద్రం దగ్గర ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు (ఫైల్)

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 2): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నెల రోజులుగా కాళ్లకు చక్రాలు, నోటికి మైకులు పెట్టుకొని ప్రచారం చేసి, ఓట్ల కోసం శ్రమించిన నాయకుల ఫైనల్ రిజల్ట్ ఆదివారం తేలిపోనుంది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ సర్వేలు కొందరికి సంతోషం, మరి కొందరికి టెన్షన్ పెడుతుండగా.. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ప్రతీ రౌండ్‌లో వెలువడే ఫలితాలతో వారి హార్ట్ బీట్‌ను పెంచేయనున్నాయి. సాయంత్రానికి గెలుపు సంబరాలు, నైతిక విజయాల నిట్టూర్పులు, ఆందోళనలు, ఆక్రందనలు వినిపించనున్నాయి.

గెలుపుపై ఎవరి ధీమా వారిదే

కొడంగల్ నియోజకవర్గంలో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య బిగ్‌ఫైట్ నెలకొంది. ఎన్నికల ప్రచారాల్లో ఇరు పార్టీల అభ్యర్థులు, నాయకులు తమదైన శైలీలో దూసుకెళ్లారు. ఈ నెల 30న జరిగిన ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు తమకే మద్దతు తెలిపారని, విజయం ఖాయమని అభ్యర్థులు ధీమాతో ఉన్నారు. ఏది ఏమైనా ఆదివారం పరిగి పట్టణంలోని ఏయంసీ మార్కెట్ యార్డులో జరిగే కౌంటింగ్ ఫలితాలతో కొడంగల్‌లో గెలుపు ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

కొడంగల్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు

నియోజకవర్గంలో మొత్తం 2, 36, 625 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 97537, మహిళలు 96403 మంది ఉండగా పోలింగ్‌లో 1, 93, 940 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 7, 395 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. మొత్తం 275 పోలింగ్ బూత్‌లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 82.453 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# బ్యాంక్ కాలనీలో ఊ కిడ్జ్ విద్యార్థుల పర్యావరణ ర్యాలీ



- ముఖ్య అతిధిగా హాజరైన బావన శ్రీనివాస్
- మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుకుందాం
- జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃకాలుష్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ లోని ఊ కిడ్స్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులచే పర్యావరణ ర్యాలీ నిర్వహించారు. బ్యాంక్ కాలనీ, జక్కిడినగర్ కాలనీ వీధుల్లో జరిపిన ర్యాలీకి జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా భావన మాట్లాడుతూ 1984 డిసెంబర్ 2 అర్ధరాత్రి మధ్యప్రదేశ్ బోపాల్ గ్యాస్ లీక్ ప్రమాదం జరిగిన రోజు అని, ప్రమాదం కారణంగా సుమారు 15 వేల మంది ప్రజలు ఆ విషవాయులను పీల్చి నిద్రలోనే చనిపోయారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా పరిశ్రమల యాజమాన్యాలకు ప్రజలకు అవగాహన కలిస్తు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలంటు ఆ తేదీని కాలుష్య వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవడం ప్రారంభమైందన్నారు. విషవాయువులను నిలువరించే ఔషద మొక్కలు ప్రతి ఇంటి పెరట్లో పెంచుకోవడం అలవాటుగా చేసుకోవాలని సూచించారు. ప్రతినిత్యం ఔషదీయ సమిధలు, ఆవు పిడకలతో అగ్నిహోత్రం చేసుకోవడం ద్వారా విషవాయువులు, వైరస్‌లు, దోమలు, ఈగలు లాంటి వ్యాదికారక క్రీములు దాడి నుంచి బయపడగలమన్నారు. ర్యాలీ సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్, రసాయన రంగులు లేకుండా అట్టముక్కలు, కాగితాలు, సహజ రంగులతో విద్యార్థులను మేకప్ చేసిన విధానం బాగుందంటూ స్కూల్ యాజమాన్యంను భావన శ్రీనివాస్ అభినందించారు. ప్రకృతిని కాపాడి తమ భవిష్యత్‌ను కాలుష్యం నుండి కాపాడాలంటూ ర్యాలీలో విద్యార్థులు నినిదించారు. ర్యాలీ సందర్భంగా వీధుల్లో ప్రజలకు తులసి, ఉసిరి లాంటి ఔషద మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఊ కిడ్జ్ స్కూల్ యాజమాన్యం ఎన్‌సి వెంకట్ ఆచార్య, ఎన్‌సి కృష్ణకుమారి, మనోహర్, జ్యోతిరమ, ఉపాధ్యాయులు వైష్ణవి, స్వాతి, మౌనిక, పూర్ణిమ, భవ్య, భావన, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ కాంగ్రెస్‌లో నయా జోష్

## కర్మన్ ఘాట్ అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికలలో ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మధు యాష్ కి గౌడ్ విజయం ఖాయమని ఇటీవల పలు సంస్థలు సూచించిన ఎగ్జిట్ పోల్ లో తేలడంతో శనివారం కర్మన్ఘాట్ ధ్యానంజయ స్వామి ఆలయానికి స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయం కోసం కృషిచేసిన మిత్రపక్షాల నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ఎంతటి స్థాయికి అయిన చేరుకోవచ్చు అనేది ఇటీవల జరిగిన ఎన్నికలే నిదర్శనమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకుల సూచనలు. సలహాలు పరిగణలోకి తీసుకొని నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు శ్రీ పాల్ రెడ్డి ,నాయకులు గోపాల్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# బీసీ ముఖ్యమంత్రి అయితేనే సాధించిన తెలంగాణలో ప్రజాస్వామ్యం పరడ విల్లుతుంది



## బీసీ సీఎం సాధన సమితి చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ వెల్లడి.

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణలో 52 శాతం ఉన్న బీసీలు ముఖ్యమంత్రి అయితేనే సాధించిన తెలంగాణకు న్యాయం జరుగుతుందని బిసి సీఎం సాధన సమితి చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. శనివారం బషీర్బాగ్ లోని దేశోద్ధారక భవనంలో బీసీ సీఎం సాధన సమితి కన్వీనర్ చొప్ప శంకర ముదిరాజ్, హైకోర్టు అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ యాదవ్ ,ఆల్ ఇండియా అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు ఓం ప్రకాష్ యాదవ్ లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాధించిన తెలంగాణలో దొరల పాలనకు కారకుడు కోదండరామ్ అని అన్నారు. రాజనీతి శాస్త్ర ఉద్దండులైన ప్రొఫెసర్ హరగోపాల్ ,కోదండరాంలు ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అనడం హాస్యాస్పదంగా ఉందని వెల్లడించారు. కెసిఆర్ లాంటి నియంత తెలంగాణని పదేళ్లు పాలించడానికి కారణం కోదండరా వంటి ద్రోహులేననీ నొక్కి చెప్పారు. కోదండరాం తెలంగాణ జన సమితి పార్టీ పెట్టి ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదని ప్రశ్నించారు. తెలంగాణను ఐదు శాతం ఉన్న రెడ్లు, అరశాతం ఉన్న వెలమలు పాలించడమే వారి దృష్టిలో ప్రజాస్వామ్యం అవుతుందా అని ప్రశ్నించారు. తెలంగాణ వెనకబాటుకు , నక్సలైట్లు పుట్టడానికి 40 ఏండ్ల రెడ్ల పాలనే కారణమని గుర్తు చేశారు. తెలంగాణ సాధన కోసం గజ్జ కట్టింది, 1200 మంది అమరులైంది మెజారిటీ బడుగులు ముఖ్యమంత్రి కావటానికి గాని రెడ్లు , వెలమల కోసం కాదని ధ్వజమెత్తారు. దేశానికి బీసీ ప్రధానమంత్రి కావచ్చు గాని , రాష్టానికి బీసీ ముఖ్యమంత్రి కాకూడదా అని అన్నారు .రేవంత్ ,కవిత కలిసి చేసిన భూదంధాలు ,దోపిడీలు తెలంగాణ ప్రజలకు తెలియవ నుకుంటు న్నారా.. కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో రేవంత్ రెడ్డి పాత్ర లేదా అని ప్రశ్నించారు. నేడు తెలంగాణ ద్రోహులు, చంద్రబాబు తొత్తులు రేవంత్ ను సీఎం కావాలని కోరుకుంటున్నారనీ చెప్పారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో బహుజనుల రాజ్యాధికారం రావాలి తప్ప ,అగ్రకులాలకు రాజ్యాధికారం అప్పగిస్తామంటే మరో మారు తిరుగుబాటు తప్పదని గాలి వినోద్ కుమార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సాయి కిషోర్ ,వెంకటేష్ యాదవ్, శేరుపల్లి నాగేశ్వరరావు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన నల్ల రఘుమారెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్.బి.నగర్ నియోజకవర్గ శాసన సభ్యులుగా సుధీర్ రెడ్డి మరోసారి విజయం సాధించాలని శనివారం కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ చైర్మన్ నల్ల రఘుమరెడ్డి హనుమాన్ దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దానిలో బాగంగా స్వామి వారి ప్రసాదం సుధీర్ రెడ్డి కి అందజేశారు.తప్పకుండా భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని తెలపడం జరిగింది. కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తలు మధు సాగర్,శ్రీనివాస్ యాదవ్,సుంకోజు కృష్ణమాచారి,శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.



ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మ రెడ్డి గారు అత్యధిక మెజారిటీ తో ఉప్పల్ ఎమ్మెల్యే గా గెలవాలని కోరుకుంటూ వీరాభిమాని , ముఖ్య అనుచరుడు నేమూరి మహేష్ గౌడ్ అలిపిరి నుండి కాలి నడకన మెట్లు ఎక్కి శ్రీవారి ఆలయానికి వెల్లడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కాప్రా,మేజర్ న్యూస్ :

# భారతీయ విద్యార్థులకు ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలలో విద్య




హైదరాబాద్, మేజర్ న్యూస్ : విద్య యొక్క ఆర్థిక అంశాలను పునరావిష్కరిస్తూ, ప్రపంచంలోని మొట్టమొదటి ఎడ్-ఫిన్‌టెక్ కంపెనీ గ్రాడ్‌రైట్, రాబోయే మూడేళ్లలో 300,000 మంది భారతీయ విద్యార్థులకు అందుబాటు ధరలలో ప్రపంచంలోని అగ్రశ్రేణి 500 విశ్వవిద్యాలయాలకు చేరుకోవడానికి. 'ఇన్నోవేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్లోబల్ హయ్యర్ ఎడ్యుకేషన్ ' అంటూ గ్రాడ్‌రైట్ నిర్వహిస్తోన్న ' షిఫ్టెడ్ ( 2023' కాన్క్లేవ్‌లో దీనిని వెల్లడించింది. షిఫ్టెడ్ అనేది లభ్యత , స్థోమత మరియు సమ్మిళితను సాధ్యం చేయటం ద్వారా ప్రపంచ ఉన్నత విద్య కు ఒక ఆకృతిని అందించాలనే కంపెనీ దీర్ఘకాలిక ప్రయత్నంలో మొదటి అడుగు. 'గ్లోబల్ హయ్యర్ ఎడ్యుకేషన్‌లో సవాళ్లు మరియు వినూత్నమైన పరిష్కారాలు ' మరియు 'వే ఆఫ్ ది ఫ్యూచర్: వున్నత విద్య లో గ్లోబల్ మొబిలిటీని మార్చగలదా' వంటి అంశాలపై దృష్టి సారించి, అర్థవంతమైన సంభాషణతో గ్రాడ్‌రైట్ యొక్క లక్ష్యాన్ని ఈ కాన్క్లేవ్ సజీవంగా తీసుకువచ్చింది. ఈ సందర్భంగా యూనివర్శిటీ ఆఫ్ పెన్సిల్వేనియా లోని గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ప్రొఫెసర్ డాక్టర్ లారా పెర్నా మాట్లాడుతూ , యునైటెడ్ స్టేట్స్‌లో, ఉన్నత విద్య యొక్క నిజమైన ఖర్చు గురించి సరైన పరిజ్ఞానం లేకపోవడం విద్యార్థుల నమోదు మరియు విద్యార్థుల కళాశాల అనుభవం రెండింటినీ ప్రభావితం చేస్తుంది. విదేశాలలో చదువుకోవడానికి బాహ్య నిధులపై ఆధారపడే భారతీయ విద్యార్థులకు ఈ సమస్య మరింత ఎక్కువ. ప్రపంచ ఉన్నత విద్యలో లభ్యత , స్థోమత మరియు చేరిక వంటి తీవ్రమైన సమస్యలకు గ్రాడ్ రైట్ పరిష్కారాన్ని అందిస్తుంది. షిఫ్టెడ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి సమీకృత విధానాన్ని అందిస్తుంది మరియు ఈ రంగంలో మిషన్-లీడ్ మరియు ఇంపాక్ట్-ఆధారిత సంస్థను నిర్మించడానికి గ్రాడ్ రైట్ బృందం యొక్క లోతైన అవగాహన మరియు నిబద్ధతను ప్రతిబింబిస్తుంది... అని అన్నారు. ఈ కార్యక్రమానికి షిఫ్టెడ్ 2023 కాన్క్లేవ్‌లో యూ ఎస్ . కాన్సులేట్ జనరల్, హైదరాబాద్, వునిత్ రెంజెన్, ఇన్‌కమింగ్ చైర్‌పర్సన్, మరియు గ్లోబల్ సి ఈ ఓ ఎమెరిటస్, డెలాయిట్ నుండి పాల్గొన్నారు; వీరితో పాటుగా హరప్పా ఎడ్యుకేషన్ వ్యవస్థాపకుడు మరియు చైర్మన్ డాక్టర్ ప్రమత్ రాజ్ సిన్హా, తెలంగాణ చైర్‌పర్సన్ శ్రీవిద్యా రెడ్డి వంటి అగ్రగామి దేశీయ ఇనిస్టిట్యూషన్స్ , హితేష్ పరాశర్, బిజినెస్ హెడ్, క్రెడిలా, దినేష్ గెహ్లాట్, ప్రొడక్ట్ హెడ్, ఎడ్యుకేషన్ లోన్స్, మరియు జెన్నిఫర్ వైట్, హెడ్ ఆఫ్ గ్లోబల్ బిజినెస్ డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్ వంటి అన్ని ప్రధాన విద్యా ఫైనాన్స్ సంస్థల లు పాల్గొన్నారు.



ఈసీఐఎల్ లో పెద్ది నవీన్ కుమార్, పెద్ది రజినీ నూతన గృహ ప్రవేశంకు హాజరై, శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాప్రా,మేజర్ న్యూస్ :

# ఓట్ల లెక్కింపునకు సిద్ధంగా ఉండాలి

## జిల్లా ఉప ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం జరుగుతున్న ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని లెక్కింపు కేంద్రాల్లో చేపట్టవల్సిన ఏర్పాట్లను త్వరగా పూర్తిచేసి సిద్ధంగా ఉంచాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా బహదూర్‌పురా,నాంపల్లి, కార్వాన్, చాంద్రాయణ్‌గు ట్టచార్మినార్,యాకుత్‌పురా, గోషామహల్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి, అక్కడ చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా ఉప ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి రిటర్నింగ్ అధికారులు,ప్రత్యేక అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపుకు సంబంధించిన హాల్స్,కౌంటర్లు లెక్కింపు కేంద్రంలో ఏర్పాటుచేసి,స్క్రీన్లు రాజకీయ పార్టీల లెక్కింపు ఏజెంట్లకు ప్రత్యేక ఏర్పాట్లుకు సంబంధించిన తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం7.30 గంటలకు అంతా సిద్ధంగా ఉండాలని, 8.00 గంటలనుంచి మొదటగా పోస్టల్ బ్యాలెట్స్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. ఈ ప్రక్రియ 8.30 గంటలలోపు ముగించడం జరుగుతుందని,ఆ వెంటనే సి.యు.ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుం దన్నారు. నాంపల్లి నియోజకవర్గంకు సంబంధించి విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 1 నియోజకవర్గాలు ఉన్నాయని,వీటి ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు,ఈ .వి.ఎం.లు ఉన్న స్ట్రాంగ్ రూమ్‌లకు 24 గంటల పాటు మూడంచెల పటిష్ట పోలీసు భద్రతను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో14 టెబుల్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రతి రౌండ్‌కు 14 సి.యు.ల లెక్కింపు జరుగుతు ందని, 15 నియోజకవర్గాల్లో 20లేక 22 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తి అవుతుందన్నారు. ప్రతి అభ్యర్థికి టెబుల్‌కు ఒక ఏజెంట్ చొప్పున లెక్కింపును పరిశీలించడానికి అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఏజెంట్లు,అభ్యర్థులు ఏవరుకూడ తమ వెంట మొబైల్ ఫోన్స్‌ను హాల్‌లోకి ఏట్టి పరిస్థితు ల్లోను అనుమతించబడదని,ఈ లెక్కింపు ప్రక్రియ అంతయు ఏన్నికల సంఘం నియమ నిబంధల ప్రకారం నిర్వహించడం జరుగుతుందని,ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు,సి.సి. కెమెరాల పర్యవేక్షణలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు,ప్రత్యేక అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిత్యకల్యాణం పచ్చతోరణంలా తిరుపతి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : అనంతకోటి భక్త రక్షకుడు కోరిన కోర్కెలు తీర్చే కోనేటి రాయుడు కనుకే తిరుమల పుణ్యక్షేత్రం నిత్యకల్యాణం పచ్చతోరణంలా విరాజిల్లుతోందన్నారు. ఆ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆకాంక్షించారు. శనివారం ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన వారి కోర్కెలు తీర్చే కొండంత దేవుడు వెంకన్న స్వామి అని, చరాచర సృాఎష్టి కారకుడు, ఈ జగత్తును నడిపించే జగన్నాథుడు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, బాలకృాఎష్ణా రెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ గెలుపు ...వడ్డెరల జీవితాలకు మలుపు

## వేముల యాదయ్య



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. కాంగ్రెస్ గెలుపుతో ఒడ్డెర కుటుంబాల్లో మార్పు చేటు చేసుకుంటుందని ఒడ్డెర ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్ష్యులు వేముల యాదయ్య ఆశా భావం వ్యక్తం చేశారు. నేడు వెలువడనున్న ఎన్నికల ఫలితాలపై యాదయ్య మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ఈ కులం ఆ కులం అను తేడా లేకండా రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు , నిరుద్యోగులు చేసిన పోరాటం కారణంగా ప్రత్యేక రాష్ట్రం సిద్ధించింది. గడిచిన తొమ్మిదినర యేండ్లుగా టీఆర్ఎస్ (బీఆర్ఎస్) ప్రభుత్వం కాలయాపన చేయడం, కులాల వారిగా ఆశ చూపడం తప్ప ఆచరణలో పెట్టలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒడ్డెర సంక్షేమ బోర్డు ఏర్పాటు అలాగే జూబ్లీహిల్స్ విషయానికి వస్తే ఎంతో కాలం నుండి ఒడ్డెరల కుటుంబాలు నమ్ముకొని జీవిస్తున్న క్వారీ స్థలం దక్కకుండా పోయింది, కనీసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కూడా నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలుపుతో మా సమస్యలు తీరుతాయన్న నమ్మకంతో ఆ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ విజయం కోరుతూ కమీటీ సభ్యులు, స్థానిక నాయకుల సహాకారంతో ప్రతీ డివిజన్‌లో ఉన్న ఒడ్డెర బస్తీలలో ప్రచారం చేశామని తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేస్తు అనకు సహాకారం అంధించిన కమిటీ సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడ్డెర ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్ష్యులు గొలుసుల ఎల్లయ్య, నగర అధ్యక్ష్యులు ముద్దంగుల శేఖర్, సురేష్ , పల్లపు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిటీ టైగర్ దంపతులకు అభినందనలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : వివాహ మహోత్సవ సందర్భంగా పివి శ్రీ రమణ నీరజ దంపతులను అభినందించిన సత్తి కే పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: సిటీ టైగర్ పివి శ్రీ రమణ వివాహ మహోత్సవ సందర్భంగా ఆయనకు అభిమానులు అభినందించారు. సిటీ టైగర్ పివి రమణ నీరజ దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా వీరాభిమాని సత్తి నోట్లతో తయారుచేసిన దండలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా సిటీ టైగర్ గా పిలవబడుతున్న పీవీ శ్రీ రమణ అభిమానులకు బంధుమిత్రులకు ప్రత్యేకంగా కృాఎతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

## ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏయిడ్స్ రహిత సమాజంకోసం స్వచ్ఛంధ సంస్థలు,యువజన సంఘాలు కృషి చేయాలని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ అన్నారు. జిల్లా కార్యాలయంలో ఆయన వాల్ పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ హెచ్.ఐ.వి.,ఏయిడ్స్ బాధితులపై ఏలాంటి వివక్ష చూపకుండా వారికి తగిన చేయూతను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్‌నారాయణకూడ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బత్తుల హేమంత్,టి.ఎన్.జి.ఓ.జిల్లా ప్రతినిధులు కె.ఆర్.రాజ్‌కుమార్,కె.శ్రీనివాస్, వైదీక్,ఏ.పి.ఆర్.ఓ. వహీద్,కృష్ణ, నవీన్, మహ్మద్ జీషాన్ తదితరులు పాల్గొన్నారు.

# కౌసర్‌మోహియుద్దీన్‌కు అభినందనలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసెంబ్లీకి జరిగిన ఏన్నికల్లో కార్వాన్ నియోజకవర్గంనుంచి మజ్లీస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి ఏన్నికల్లో పోటీచేసిన కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను శనివారం నియోజకవర్గంకు చెందిన కార్పొరేటర్లు, పార్టీ నేతలుకల్సి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి, హ్యాట్రిక్ రికార్డు సాధించడం తథ్యమని వారు జోస్యం పలికారు. కార్వాన్‌లో మరోసారి పతంగ్ జెండా ఏగురడం ఖాయమని వారు చెప్పారు.

# తాండూరులోని ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్-హై టెన్షన్

▶▶ నేడు కొన్ని గంటల్లో తేలనున్న వారివారి భవిష్యత్తు ▶▶ అసెంబ్లీ మెట్లు ఎక్కేది ఎవరు, ఇంటి బాట పట్టేది ఎవరు..? ▶▶ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధికి పట్టం కడతారా, లేక వారి అనుచరులు చేసిన కొందరి తప్పుల మూలంగా రోదన తప్పదా.. ▶▶ కాంగ్రెస్ పార్టీ గాలి తోపాటు మంచి మనసున్న మనోహర్ రెడ్డికి పట్టం కట్టనున్నారా.. ▶▶ తాండూరు వైపు అందరి చూపు


కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః శాసనసభ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నేడు ఆదివారం నాడు మరికొన్ని గంటల్లో వెలువడనుండడంతో పోటీలో ఉన్న అభ్యర్థుల తోపాటు ప్రతిఒక్కరిలో తీవ్ర ఉత్కంఠత, టెన్షన్-హై టెన్షన్ నెలకొని ఉంది. పరిగిలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఉదయం ఎనిమిది గంటల నుండి ఓట్లు లెక్కింపు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఫలితాలు ఎప్పుడెప్పుడు అంటూ ప్రతి ఒక్కరూ ఆతృతతో వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. తమతమకు ఎన్ని ఓట్లు సాధించామని ఆయా పార్టీల అభ్యర్థుల తోపాటు వారివారి క్యాడర్ ఇప్పటికే లెక్కలు వేసుకున్నారు. తాండూరు మున్సిపాలిటీలో ఎంత సాధించాము,మండలాల వారిగా పెద్దేముల్, బషీరాబాద్, యాలాల్, తాండూరు, కోట్ పల్లి, మండల కేంద్రాల తోపాటు ఆయా గ్రామాలలో తమకు భలమున్న చోట ఎన్ని ఓట్లు సాధించామని లెక్కలు కట్టుకున్నారు. తాండూరులో ప్రధాన పార్టీల అభ్యర్థులైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి పోటీలో ఉన్న విషయం తెలిసిందే. ఐతే జనసేన, బీఎస్పీ పార్టీలు పోటీలో ఉన్నాయి. వారువారు ఎన్ని ఓట్లు గుంజుకుంటారు.. ఎవరిని దెబ్బ తీస్తారు అనేది లెక్కింపు తర్వాత తేలనుంది. తాండూరులో జరిగిన ఎన్నికల పరిస్థితి ఎన్నికలకన్న కొన్ని నెలల ముందు ఒక లెక్క ఎన్నికల ప్రచారం తర్వాత మరోలెక్కగా మారింది. ఎవరూ ఊహించని విధంగా ఆయా పార్టీల్లో పరిస్థితులు తారుమారు అయ్యాయి. అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభివృద్ధి పేరిట ఎన్నో నిధులు తెచ్చారు.త ఎంతో కృషి పట్టుదలతో ముందుకు సాగి అభివృద్ధిని సాధించారు. తీరా ఎన్నికల ప్రచారం ప్రారంభం నుండి అక్కడక్కడ బలహీన పడుతూ వచ్చారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో ఉన్న మంత్రి మహేందర్ రెడ్డి వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు పెద్ద ఎత్తున పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దింతో పాటు ఎమ్మెల్యే వెంట ఉన్న కొందరు అనుచరులు, కుటుంబ సభ్యులు భూ-కబ్జాలకు పాల్పడుతూ,ఇసుక మాఫియా కు మద్దత్తు ఇస్తున్నారని, వారికి అధికారం ఇస్తే తాండూరును అమ్ముకుంటారని ప్రచారాన్ని కాంగ్రెస్ నేతలు బలంగా వినిపించారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గెలుపు కోసం గత ఎన్నికల్లో పనిచేసిన వారిని పక్కన పెట్టి కొత్త వారికి అవకాశం ఇవ్వడంతో ఈ ప్రచారం ప్రజల్లో బాగా పాకిపోయింది. ఇదిలావుండగా ఎంతో బలహీనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కొన్ని రోజుల్లోనే బాగా పుంజుకుంది. పార్టీ గాలి తోపాటు మనోహర్ రెడ్డికి ఉన్న మంచితనం తోపాటు ఎమ్మెల్యే దగ్గర ఉన్న కొందరు చేస్తున్న అనుచరుల తప్పులను ఎత్తి చూపుతూ ప్రజల్లో పట్టు సంపాదించుకున్నారు. దింతో కాంగ్రెస్ బలం అన్ని చోట్లా బాగా పెరిగిపోయింది. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అదనపు నిధులు తెచ్చిన చాలా గ్రామాలలో పనులు అసలికే ప్రారంభం కాలేదు. అదికూడా ఎమ్మెల్యే కు మైనస్ గా మారింది. చుట్టూ ఉండే కొందరు నేతల చెప్పుడు మాటలు విని ఎమ్మెల్యే వారికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం తో మిగితా నేతలు ఒక్కొక్కరు దూరమయ్యారు. ఈ పరిస్థితులను కనిపెట్టి కాంగ్రెస్ నేతలు వారివారిని క్యాచ్ చేసి తమవైపు మలుపుకున్నారు. దింతో కొన్ని చోట్ల తీరని దెబ్బ తగిలినట్టు తెలుస్తుంది. ఏదేమైనా మరికొన్ని గంటల్లోనే ఎవరి భవిష్యత్తు ఏమిటి అనేది తేలనుంది. దింతో అందరి చూపు ఫిలితాల పైనే ఉన్నది.


బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి.

# కౌంటింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం...

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి






పరిగి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 02)ః సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు సంబందించిన కౌంటింగ్ ప్రక్రియకు పరిగిలోని మార్కెట్ యార్డులో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి కౌంటింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. కౌంటింగ్ కేంద్రాల్లో కౌంటింగ్ విధులు నిర్వహించే కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపర్వైజర్లు , మైక్రో అబ్జర్వ్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. కౌంటింగ్ అధికారులు అందరూ సమన్వయంతో సమిష్టిగా పని చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో సూపర్వైజర్ల పాత్ర చాలా కీలకమని పారదర్శకంగా కౌంటింగ్ విధులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయం 5 గంటల వరకే గుర్తింపు కార్డుతో సహా కౌంటింగ్ హాల్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు కౌంటింగ్ పరిశీలకులు స్నేహ హిందూ రావు పాటిల్, సాధన పరిశీలకులు పి.ఆకాష్, రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, శ్రీనివాసరావు విజయ కుమారి లతో పాటు జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, డిఎస్వెచ్ఓ చక్రపాణి, డివైఎస్ఓ హనుమంతరావు, డిటిడిఓ కోటాజి, పరిశ్రమ శాఖ అధికారి వినయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్ ఉన్నారు.



# 2018 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ సరళి తగ్గింది..

-రాజేంద్రనగర్ లో 55.83 శాతం పోలింగ్
-గత ఎన్నికల కన్నా తక్కువ నమోదు
-2,57,020 మంది ఓటుకు దూరం



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 2):జాబితాలో సంఖ్య ఘనం...ఓటు విషయానికి వచ్చే సరికి ఘోరం.ఇదీ..రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఓటరు చైతన్యం పంథా..గత నెల 30వ తేదీన జరిగిన పోలింగ్‌లో ఏకంగా 2,57,020 మంది ఓటు వేయలేదు.ఆయా గ్రామాలు,పట్టణాల్లో ఓటు హక్కు ఉన్నప్పటికీ వినియోగం విషయంలో నిరాసక్తిని చూపించారు.ఓ వైపు జిల్లా యంత్రాంగాలు ఎక్కడికక్కడ ఓటు విషయంలో ప్రచారాలు, ప్రదర్శనలు, అవగాహనలు, చైతన్య కార్యక్రమాల్ని నిర్వహించినప్పటికీ చాలాచోట్ల అనుకున్న పురోగతి కనిపించలేదు. 2018 ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోలింగ్ సరళి గణనీయంగా తగ్గింది.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మొత్తం 5,81,937 మంది ఓటర్లు ఉండగా పురుషులు 3,02,995, మహిళలు 2,78,898, ఇతరులు 44 మంది ఓటర్లు ఉన్నారు.ఇందులో ఎన్నికల్లో పోలయిన ఓట్లు 3,24,9917, అందులో పురుషులు 1,68,996 ,మహిళలు 1,55,920 ,ఇతరులు 1,ఇందులో ఆసక్తిని చూపిస్తూ పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు.దీంతో 55.83 ఓటింగ్ శాతం నమోదైంది.ఏకంగా 44.17 శాతం (2,57,020) మంది పోలింగ్ కేంద్రాలకు దూరంగా ఉన్నారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో 4,41,074 మంది ఓటర్లు ఉండగా అందులో 2,50,934 మంది ఓట్లు వేశారు.56.89 శాతం నమోదైంది.అప్పుడు 1,90,140 మంది ఓటు హక్కు వినియోగానికి దూరంగా ఉన్నారు.ఈ సారి అంతకన్నా ఎక్కువ మంది ఓటు వేయలేదు.★ పట్టణమే వెనుకంజ..చదువుకున్నామని అంటాం..అక్షర పరిజ్ఞానానికి ప్రతీకలుగా నిలుస్తాం..మేధావులమని గొప్పలు చెప్పుకొంటాం..మన నగరం అభివృద్ధి చెందాలని కోరుకుంటాం..మరి ఓటు విషయంలో ఎలా ఉండాలి.? ఎలా వ్యవహరించాలి.? కానీ ఓటు వేసేందుకు ఆశించిన విధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జనాలు పోలింగ్ కేంద్రం దిశగా ముందుకు కదలలేదు.కొంత మంది వివిధ ప్రాంతాల్లో ఉంటూ.. ఊరికొచ్చి ఓటు వేస్తున్నా.. స్థానికంగానే ఇళ్లలోనే ఉండేవారు ఓటు వేయడానికి నిరాసక్తిని చూపిస్తుండటం పోలింగ్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. రాజేంద్రనగర్ లో ఊహించినదానికి భిన్నంగా ఈసారి 55.83 శాతమే నమోదైంది.గత ఎన్నికల్లో 56.89 శాతం ఉండగా ఈసారి ఆ మాత్రం స్పందన కరవైంది.ఇక్కడ 2009 ఎన్నికల్లో 60.49 శాతం,2014 లో 59.27 శాతానికి పరిమితమవగా.. ఈసారి మాత్రం అనూహ్యంగా గతం కన్నా తగ్గింది..

# మల్లేష్ గురుస్వామి ఆద్వర్యంలో 18వ అయ్యప్ప స్వామి మహ పడిపూజ



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 2)ః మణికొండ మున్సిపల్‌లోని మణికొండ క్వార్టర్స్ వీకర్ సెక్షన్ కాలనీలో జరిగిన మల్లేష్ గురుస్వామి 18వ అయ్యప్ప స్వామి మహ పడిపూజ నిర్వహించగా మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీవెనలతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, ముత్యాలు, కిరణ్‌కుమార్, రాజేందర్ గౌడ్, జయసింహారెడ్డి, సాయిరెడ్డి, యాలల నరేష్, మహేష్‌రెడ్డి, దశరథ్, సన్నిధానం స్వాములు భాస్కర్, ప్రేమ్‌కుమార్, వంశీకృష్ణ, శేఖర్, కిరణ్, వెంకన్న, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.